

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 12-03-2025 | సంపుటి - 21 | సంచిక - 320 | రూ : 4 | పేజీలు: 8




## రాజకీయ ముసుగులో
# నేరాలను ఉపేక్షించం

- రాష్ట్రంలో డ్రోన్లతో రాత్రి పెట్రోలింగ్
- శక్తి యాప్‌తో ఆడబిడ్డలకు రక్షణ
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: రాజకీయం ముసుగులో నేరాలు, ఘోరాలు చేసి తప్పించుకుంటామంటే.. వారి ఆటలు సాగనీయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. 'ఎవరైనా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చూస్తారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎక్కడా రాజీపడేది లేదు. రాజకీయం ముసుగులో హత్యలు చేస్తే ఉపేక్షించం. సాంకేతికత ఉపయోగించుకొని శాంతిభద్రతలను పరిరక్షిస్తాం. తప్పు చేస్తే తాట తీస్తా' అని స్పష్టం చేశారు. డ్రోన్ల ద్వారా రాత్రి పెట్రోలింగ్ ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. హోం శాఖ పద్దులపై చర్చ సందర్భంగా మంగళవారం శాసనసభలో చంద్రబాబు మాట్లాడారు. 'సంతోషకరమైన విషయం ఏంటంటే అసెంబ్లీలో ఇప్పుడు బూతులు లేవు. గత ప్రభుత్వంలో అయిదేళ్లూ అసెంబ్లీలో, బయటా బూతులే.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. అడుగడుగునా శాంతిభద్రతల వైఫల్యం. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేదు. స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి. మాదకద్రవ్యాలపై తెదేపా ఆందోళన చేసిందని పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. వైకాపా పాలనలో మీరు (ఉపసభాపతి రఘురామకృష్ణరాజు), నేను, అందరం బాధితులమే. శాంతిభద్రతలపై అసెంబ్లీలో

తరువాయి 2లో

## రూ.6 వేల కోట్లతో
# రాజీవ్ యువ వికాసం

- 15 నుంచి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి

హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రూ.6 వేల కోట్లు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "యువత అభ్యున్నతి గురించి గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ, యువకులు స్వయంఉపాధి పథకాలు

తరువాయి 2లో







## కాంగ్రెస్ ప్రభుత్వం
# అన్ని రంగాల్లోనూ విఫలం

- మనం ఇవ్వని హామీలూ అమలుచేశాం
- ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల పైనా చేతులెత్తేసింది
- సభలో ప్రజాసమస్యలపై నిలదీయాలి
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు
- భారాస శాసనసభాపక్ష సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్: గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇవ్వని హామీలను కూడా భారాస ప్రభుత్వ హయాంలో అమలు చేశామని.. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలనే అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. బుధవారం నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభం

తరువాయి 2లో



## చర్లపల్లి నుంచి
# మరో నాలుగు రైళ్లు

- : ద.మ.రైల్వే

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి రాకపోకలు సాగించే నాలుగు రైళ్లను చర్లపల్లి టెర్మినల్‌కు మారుస్తున్నట్లు ద.మ.రైల్వే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. సికింద్రాబాద్‌లో రీడెవలప్‌మెంట్ పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఇబ్బంది లేకుండా ఈ మేరకు మార్పులు చేసేందుకు రైల్వేబోర్డు ఆమోదం తెలిపిందని పేర్కొంది. రూ.720 కోట్ల వ్యయంతో

తరువాయి 2లో

## పోలవరానికి మరో
# రూ.2,705 కోట్ల అడ్వాన్స్

- కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖల పచ్చజెండా
- ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.5,512 కోట్లు
- ఇన్ని నిధులు కేంద్రం ఇవ్వడం ఇదే తొలిసారి

2లో



## పాక్‌లో
# రైలు హైజాక్

- కాల్పుల్లో 30 మంది భద్రతా సిబ్బంది మృతి?
- బలోచ్ మిలిటెంట్ల చెరలో 182 మంది!
- 80 మందిని కాపాడిన ప్రభుత్వ దళాలు
- 13 మంది తీవ్రవాదుల హతం

2లో





## సొరంగంలో
# ఇక రోబోల సేవలు...

- కమ్యూనికేషన్ వ్యవస్థను సిద్ధం చేస్తున్న సంస్థ ప్రతినిధులు
- గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహం లభించిన చోట మళ్లీ తవ్వకాలు

మహబూబ్‌నగర్, అచ్చంపేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఎల్ఎల్‌బీసీ సొరంగంలో రోబోలను వినియోగించేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్వి రోబోటిక్ సంస్థకు చెందిన ప్రతినిధులు సహాయక చర్యల్లో రోబోల వినియోగంపై ఇప్పటికే అధ్యయనం చేశారు. ఈ మేరకు మంగళవారం రోబోలకు సంబంధించిన ఇన్‌స్టలేషన్ సామగ్రితో టన్నెల్ వద్దకు చేరుకున్నారు. తరువాయి 2లో

## అమ్మ పేరిట మారిషస్‌లో
# మొక్క నాటిన మోదీ

పోర్ట్ లూయిస్: మారిషస్ జాతిపిత సీవోసాగర్ రామ్‌గులాం పేరు మీదుగా ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను ఆ దేశ ప్రధాని రామ్‌గులాంతో కలిసి మోదీ మంగళవారం సందర్శించారు. సీవోసాగర్, మారిషస్ మాజీ అధ్యక్షుడు అనిరుద్ధ్ జగన్నాథ్ సమాధుల వద్ద మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రధానులిద్దరూ అక్కడ మొక్కలు నాటారు. ఈ ఫొటోను భారత ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. 'ఏక్ పేడ్

తరువాయి 2లో



# రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

(మొదటిపేజీ తరువాయి)

అందక ఇబ్బందులు పడ్డారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి గరిష్ఠంగా రూ.3 లక్షల వరకూ ఆర్థిక సాయం అందించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తాం. నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తాం. లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారు.

*** చాకలి ఐలమ్మ వర్సిటీలోని వారసత్వ భవనాలను పునరుద్ధరిస్తాం**

చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం నిర్మాణానికి రూ.540 కోట్లు మంజూరు చేశాం. దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించింది. వర్సిటీలోని వారసత్వ(హెరిటేజ్) భవనాలకు మరమ్మతు చేసి పునరుద్ధరిస్తాం. ప్రధాన ద్వారం మూసీ నదికి దగ్గరగా ఉంది. పునరుజ్జీవ పథకం పూర్తయిన తర్వాత దాన్ని తిరిగి తెరుస్తాం. ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేస్తున్నాం'' అని భట్టి వెల్లడించారు. హెరిటేజ్ భవనాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలం

(మొదటిపేజీ తరువాయి)

కానున్న నేపథ్యంలో.. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సుమారు 3 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత దిశానిర్దేశం చేశారు. ''భారాస ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేశాం. సాగునీరు, 24 గంటల కరెంటు, రైతుబంధు, గిట్టుబాటు ధర అందించాం. ఇప్పుడు కాంగ్రెస్ 14 నెలల పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు. మనం హామీ ఇవ్వని.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను అమలుచేసి ప్రజలకు సంక్షేమాన్ని అందించాం. రాష్ట్రంలో రెండుసార్లు కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామన్న హామీని అమలుచేయడం లేదు. పింఛన్ పెంపు లేదు. గురుకులాలను మనం అద్భుతంగా తీర్చిదిద్దితే.. కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించింది. గురుకుల విద్యార్థులు ఆకలికేకలతో అలమటిస్తున్నారు. రైతులు, నేతన్నలు, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా మన ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందిస్తే.. కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయి. మన హయాంలో పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకొస్తే.. ఇప్పుడు అవి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.

**రాజీలేని పోరాటం చేయాలి**

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి. భారాస మీద సర్కారు చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలి. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలపై అసెంబ్లీ, మండలిలలో కొట్లాడాలి. ఎండిన పంటలు, అందని కరెంటు, దక్కని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు.. తదితర రైతు సమస్యలు, తాగునీటి కొరతపై సభల్లో గొంతు వినిపించాలి. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతుగా గళం విప్పాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై నిలదీయాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై సర్కారును ప్రశ్నించాలి. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఒత్తిడి తేవాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, దళిత బంధును నిలిపివేయడం, గొర్రెల పెంపకం, చేపల పంపిణీ వంటి వాటిపై అసెంబ్లీ, మండలిలలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఆరు గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని ఎండగట్టాలి. కానున్న నేపథ్యంలో.. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సుమారు 3 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అధినేత దిశానిర్దేశం చేశారు. ''భారాస ప్రభుత్వ హయాంలో రైతును రాజును చేశాం. సాగునీరు, 24 గంటల కరెంటు, రైతుబంధు, గిట్టుబాటు ధర అందించాం. ఇప్పుడు కాంగ్రెస్ 14 నెలల పాలనలో రైతులు అరిగోస పడుతున్నారు. మనం హామీ ఇవ్వని.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను అమలుచేసి ప్రజలకు సంక్షేమాన్ని అందించాం. రాష్ట్రంలో రెండుసార్లు కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాం. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2,500 ఇస్తామన్న హామీని అమలుచేయడం లేదు. పింఛన్ పెంపు లేదు. గురుకులాలను మనం అద్భుతంగా తీర్చిదిద్దితే.. కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించింది. గురుకుల విద్యార్థులు ఆకలికేకలతో అలమటిస్తున్నారు. రైతులు, నేతన్నలు, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా మన ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందిస్తే.. కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయి. మన హయాంలో పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకొస్తే.. ఇప్పుడు అవి ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి.

**రాజీలేని పోరాటం చేయాలి**

ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలి. భారాస మీద సర్కారు చేస్తున్న తప్పుడు నిందలను తిప్పికొట్టాలి. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలపై అసెంబ్లీ, మండలిలలో కొట్లాడాలి. ఎండిన పంటలు, అందని కరెంటు, దక్కని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు.. తదితర రైతు సమస్యలు, తాగునీటి కొరతపై సభల్లో గొంతు వినిపించాలి. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతుగా గళం విప్పాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై నిలదీయాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్, పీఆర్సీ అమలుపై సర్కారును ప్రశ్నించాలి. మహిళలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఒత్తిడి తేవాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, దళిత బంధును నిలిపివేయడం, గొర్రెల పెంపకం, చేపల పంపిణీ వంటి వాటిపై అసెంబ్లీ, మండలిలలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. ఆరు గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని ఎండగట్టాలి.

*** ప్రతి అంశంపై లోతుగా అధ్యయనం చేయండి**

సభల్లో ఇంకా ప్రభావవంతంగా ప్రజాసమస్యల మీద పోరాడేందుకు.. సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు శాసనసభ, మండలిలలో ముగ్గురు చొప్పున పార్టీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్లను నియమిస్తాం. ఆ పేర్లను త్వరలో ప్రకటిస్తా. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న రోజుల్లో.. భారాస శాసనసభ, మండలి సభ్యులందరూ నిర్ణీత సమయానికంటే కనీసం అరగంట ముందే హాజరు కావాలి. సమావేశాలు జరిగినన్ని రోజులూ అంశాల వారీగా సన్నద్ధమవ్వండి. ప్రతి అంశంపైనా లోతుగా అధ్యయనం చేయండి. ఎవరెవరు ఏ అంశంపై మాట్లాడతారనేది ముందే నిర్ణయించుకోవాలి'' అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

**నేడు అసెంబ్లీకి కేసీఆర్**

అసెంబ్లీ సమావేశాల తొలిరోజైన బుధవారం గవర్నర్ ప్రసంగానికి భారాస అధినేత కేసీఆర్ హాజరు కానున్నారు.

# పోలవరానికి మరో రూ.2,705 కోట్ల అడ్వాన్స్

అమరావతి : పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం సుమారు మరో రూ.2,705 కోట్లు అడ్వాన్స్‌గా విడుదల చేసేందుకు పచ్చజెండా ఊపింది. త్వరలోనే ఆ నిధులు రాష్ట్రప్రభుత్వానికి, అక్కడి నుంచి సింగిల్ నోడల్ ఖాతాకు చేరనున్నాయి. తాజాగా ఇచ్చిన ఈ అడ్వాన్స్‌తో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం పోలవరానికి రూ.5,512 కోట్లు ఇచ్చినట్లయింది. ఇందులో రూ.5,048 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చినట్లే లెక్క. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాక 2014 నుంచి ఇప్పటివరకు ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇంత మొత్తంలో కేంద్రం నిధులు ఇవ్వలేదు. పైగా గతంలో మొదట రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేస్తే ఆనక కేంద్రం రీయింబర్స్ చేసేది. అలాంటిది ఇప్పుడు ఒక్క ఆర్థికసంవత్సరంలోనే రూ.5వేల కోట్లకు పైగా అడ్వాన్స్‌గా ఇచ్చింది. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతోనే ఇది సాధ్యమైందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ ఇంత వేగంగా నిధులు రాబట్టిన దాఖలాలు లేవని పోలవరం అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే రూ.12,157 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. తర్వాత రూ.2,807 కోట్లు ఇచ్చింది. ఇందులో పాత బిల్లుల రీయింబర్స్‌మెంట్ కొంత అయితే రూ.2,348 కోట్లు అడ్వాన్స్ నిధులే. అందులో 75% నిధులు ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే మరో విడత అడ్వాన్స్ నిధులు ఇస్తామని ప్రకటించింది. ఇందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం పనులు, పునరావాసం బిల్లులు చెల్లించి, ధ్రువీకరణ పత్రాలు సమర్పించింది. ఈ నేపథ్యంలో తాజాగా రూ.2,700 కోట్లు అడ్వాన్స్ ఇచ్చేందుకు ఫైలు ముందుకు కదిలింది.

*** తొలుత రూ.1,300 కోట్లకే అనుమతి**

రెండోవిడత రూ.2,705 కోట్ల అడ్వాన్స్‌గా పోలవరం అధికారులు, పోలవరం అథారిటీ, కేంద్రజలశక్తి శాఖ వరకు ఫైలు నడిచినా ఆ తర్వాత ఆర్థికశాఖలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రూ.1,300 కోట్లే ఇచ్చేలా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. తిరిగి ఫైలు కేంద్ర జలశక్తికి చేరింది. రాష్ట్ర పెద్దలు కేంద్రంతో సంప్రదింపులు జరిపిన తర్వాత మళ్లీ ఆ ఫైలులో కదలిక, మార్పు వచ్చాయి. దీంతో రూ.2,705 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ వారంలోనే ఆ నిధులు రాష్ట్రానికి రానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెట్‌లో కేటాయించిన నిధులన్నీ వచ్చినట్లే. రాబోయే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రూ.5,936 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. పాత నిధులు పూర్తిగా, ఇప్పుడు ఇచ్చిన నిధుల్లో 75% ఖర్చుచేసి ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే ఏప్రిల్ తర్వాత మళ్లీ కొత్త నిధులు తీసుకోవచ్చు. ప్రస్తుత నిధులతో ఆరు నెలల పాటు పోలవరం పనులకు ఎలాంటి ఢోకా ఉండబోదని అధికారులు పేర్కొంటున్నారు.

**వరుసగా పోలవరం భేటీలు**

పోలవరం ప్రాజెక్టుపై త్వరలో వరుస భేటీలు జరగనున్నాయి. మార్చి 18న కేంద్ర జలసంఘంలోని డిజైన్ల విభాగం డైరెక్టర్ ఒక సమావేశం ఏర్పాటుచేశారు. కేంద్ర జలశక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సమావేశానికి ముందు ఇలాంటి సమావేశం ఒకటి ఉంటుంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ పురోగతిని సమీక్షించేందుకు మార్చి 17న ఒక సమావేశం ఏర్పాటుచేసింది. పోలవరంపై అంతర్రాష్ట్ర అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టులో ఉన్న కేసు అనుసంధానంగా తెలంగాణ రాష్ట్రంలోని అంశాలు పరిష్కరించేందుకు మార్చి 27న ఒక సమావేశం పోలవరం అథారిటీ ఏర్పాటుచేసింది.

# రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించం

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరోజూ చర్చించిన దాఖలాల్లేవు' అని మండిపడ్డారు.

*** కక్షపూరిత రాజకీయాలు చేయను**

'నేనెప్పుడూ కక్షపూరిత రాజకీయం చేయలేదు. ఇప్పుడూ చేయను. శాంతిభద్రతల సమస్య సృష్టించే వారికి సింహస్వప్నంలా వ్యవహరిస్తాం. గంజాయి, మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని రాత్రికి రాత్రే మార్చలేం. కుటుంబసభ్యులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లల్ని నియంత్రించాలి. గంజాయి, మాదకద్రవ్యాలపై యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదు. సాంకేతికత, ఉపగ్రహ పరిజ్ఞానం, డ్రోన్లను ఉపయోగించుకుని పూర్తిగా అరికడతాం' అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పోలీసులు గట్టిగా పని చేసి రెండు మూడు నెలల్లోనే కేసుల్లో శిక్ష పడేలా చేస్తున్నారని ప్రశంసించారు.

*** నేరస్థులెలా ట్రాప్‌లో పడేస్తారో చెప్పడానికి వివేకా హత్యే ఉదాహరణ**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరుగురు సాక్షులు చనిపోవడం ఆందోళన కలిగించే అంశమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంచలన కేసుల విషయంలో.. తర్వాత పరిణామాలనూ పోలీసులు సమగ్రంగా పరిశీలించి, తదనుగుణంగా విచారణ జరపాలని సూచించారు. '2019లో వివేకా హత్య జరిగినప్పుడు నేనే సీఎం. ఆయన గుండెపోటుతో మృతి చెందారంటూ పొద్దున్నే వాట్సప్ మెసేజ్ వచ్చింది. నేను కూడా గుండెపోటే అనుకున్నా. ఎన్నికల ప్రచారంలో ఉండటంతో అంతగా దృష్టి పెట్టలేదు. సీఎంఓ, ఇంటెలిజెన్స్, డీజీపీ, హోం మంత్రి చినరాజప్ప.. అంతా ఉన్నా పసిగట్టలేకపోయాం. నేరస్థులు ఎలా ట్రాప్‌లో పడేస్తారో చెప్పడానికి ఇదో ఉదాహరణ' అని చంద్రబాబు పేర్కొన్నారు. 'తండ్రి మృతదేహాన్ని పోస్టుమార్టం చేయాలని ఆయన కుమార్తె సునీత అడగకపోతే వెంటనే అంత్యక్రియలు జరిగిపోయేవి. పోస్టుమార్టం అనగానే.. ఉదయం గుండెపోటు అని చెప్పిన టీవీ ఛానళ్లు వెంటనే మాట మార్చాయి. నిన్నటిదాకా తండ్రి లేని బిడ్డ.. ఇప్పుడు చిన్నాన్న లేని బిడ్డ, పెద్దదిక్కు లేకుండా పోయారన్నారు. రెండోరోజు నా చేతిలో కత్తి పెట్టి నారాసుర రక్తచరిత్ర అంటూ కథనాలు రాశారు. ఇలాంటి అరాచకాలు చేసినా రాజకీయాలు చేయొచ్చనే ధీమా ఉంటే ఏమనాలి? ఇలాంటి నేరాలు ఘోరాలు చేసే వారి విషయంలో అప్రమత్తంగా లేకపోతే మనం కూడా ఇబ్బందుల్లో పడతాం. 46 ఏళ్ల రాజకీయ జీవితంలో నాకు ఏనాడూ హత్యా రాజకీయాల మరక అంటలేదు. హత్యా రాజకీయాలు చేసినవారిపై ప్రజాక్షేత్రంలో పోరాడి శిక్షలు పడేలా చేశా' అని చెప్పారు.

# అమ్మ పేరిట మారిషస్‌లో మొక్క నాటిన మోదీ

(మొదటిపేజీ తరువాయి)

మా కే నామ్ (అమ్మ పేరిట మొక్క) కార్యక్రమంలో నా మిత్రుడు నవీన్ కూడా పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ప్రకృతి, మాతృత్వం, స్థిరత్వానికి గుర్తుగా ఈ మొక్క నిలుస్తుంది'' అని రాసుకొచ్చారు.

**27 ఏళ్ల క్రితమే మారిషస్‌తో అనుబంధం**

మినీ ఇండియాగా పిలుచుకునే మారిషస్‌తో ప్రధాని నరేంద్ర మోదీకి 27 ఏళ్ల క్రితమే అనుబంధం ఏర్పడింది. భారత సంతతి జనాభా అధిక సంఖ్యలో ఉండటం వల్ల మారిషస్ మినీ ఇండియాగా ప్రఖ్యాతగాంచింది. 1998లో గుజరాత్‌లో భాజపా భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మోదీ.. ఆ పార్టీ జాతీయ కార్యదర్శిగా మారిషస్‌లోని మోకా ప్రాంతంలో జరిగిన అంతర్జాతీయ రామాయణ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ దేశానికి వచ్చినప్పుడల్లా మినీ ఇండియాకు వచ్చినట్లే ఉంటుందని తొలి పర్యటన ఫొటోలను షేర్ చేస్తూ తన అనుబంధాన్ని వెల్లడించారు. తర్వాత ప్రధాని హోదాలో 17 ఏళ్లకు 2015లో మళ్లీ ఆ దేశంలో పర్యటించారు. ఆ దేశ నేషనల్ డేలో పాల్గొన్నారు. ఇప్పుడు మరోసారి పదేళ్లకు ఆ దేశంలో పర్యటిస్తున్నారు.

**భారత కుటుంబంలో మారిషస్ ఓ భాగం: మోదీ**

భారత్‌దక్షిణార్థ గోళ దేశాలకు మధ్య మారిషస్ వారధి వంటిదని ప్రధాని మోదీ మంగళవారం పేర్కొన్నారు. మారిషస్ కేవలం భాగస్వామ్య దేశం మాత్రమే కాదని భారతదేశ కుటుంబంలో ఓ భాగమని, మినీ ఇండియా అని అభివర్ణించారు. భారత సంతతి ప్రజలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మారిషస్ తనకు ప్రకటించిన దేశ అత్యున్నత పురస్కారాన్ని వినమ్రంగా అంగీకరిస్తున్నట్లు, ఆ అవార్డు భారత్‌మారిషస్‌ల మధ్య గల చారిత్రక బంధానికి గౌరవమని తెలిపారు.

**మా దేశంలో పెట్టుబడులు పెట్టండి**

**భారత పారిశ్రామికవేత్తలకు మారిషస్ ప్రధాని పిలుపు**

తమ దేశంలో అవకాశాలను గుర్తించి పెట్టుబడులు పెట్టాలని భారత పారిశ్రామికవేత్తలకు మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం మంగళవారం పిలుపునిచ్చారు. తమ దేశ ఆర్థికాభివృద్ధికి వారి పాత్ర ఎంతో కీలకమని స్థానికంగా జరిగిన ఓ సమావేశంలో పేర్కొన్నారు. నిర్మాణం, పర్యాటకం, వైద్యసంరక్షణ, ఆతిథ్యం, ఆర్థికసేవల వంటి రంగాల్లో భారత సంతతికి చెందినవారి భాగస్వామ్యాన్ని ఆయన ప్రస్తుతించారు. ''భారతీయులను మేం ప్రోత్సహించాలనుకుంటున్నాం. మారిషస్‌లో పెట్టుబడులకు ఎక్కువమంది తరలిరావాలి. ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులు రావాలి. వారికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరిస్తాం. వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాం'' అని పేర్కొన్నారు.

# సొరంగంలో ఇక రోబోల సేవలు

(మొదటిపేజీ తరువాయి)

మాస్టర్ రోబో, కంప్యూటర్లు, ఇతర సాంకేతిక సామగ్రిని క్యాంపు కార్యాలయంలో సిద్ధంగా ఉంచారు. సంస్థ ప్రతినిధులు విజయ్, అక్షయ్... లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు సంబంధించిన పరికరాలను అక్కడ బిగించారు. బుధవారం ఉదయానికి మూడు ప్రత్యేక రోబోలు టన్నెల్‌కు చేరుకోనున్నాయి. బురద తొలగించడం, మట్టిని తవ్వడం, ఇనుప సామగ్రిని కత్తిరించడం, రాళ్లను పగలగొట్టడం వంటి పనుల్లో ఇవి సాయపడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మట్టి, మెటీరియల్, రాళ్లను ప్రత్యేక పైపుల ద్వారా బయటకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సహాయక సిబ్బంది వెళ్లలేని ప్రాంతాలకు రోబోలను పంపిస్తామని కలెక్టర్ సంతోష్ తెలిపారు.

**మరోసారి టన్నెల్‌లోకి జాగిలాలు**

కేరళ నుంచి రప్పించిన ప్రత్యేక జాగిలాలను టన్నెల్‌లోకి మరోసారి పంపించారు. వాసన ద్వారా మానవ అవశేషాలను పసిగట్టే ప్రత్యేక లక్షణాలున్న ఈ జాగిలాలతో సంఘటన జరిగిన ప్రాంతంలో పరిశీలింపజేశారు. పలుచోట్ల అవి వాసనను పసిగట్టాయి. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహం లభించినచోట తవ్వకాలు చేస్తుండగా దుర్వాసన వస్తోందని తెలిసింది. అక్కడ మరొకరి అవశేషాలు కనిపించే అవకాశం ఉండటంతో శిథిలాలను తొలగిస్తున్నారు. మట్టిని తీస్తున్నారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రధాన ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ మంగళవారం సహాయ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

# చర్లపల్లి నుంచి మరో నాలుగు రైళ్లు

(మొదటిపేజీ తరువాయి)

సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధిని దశల వారీగా చేపడుతున్నామని వివరించింది. తిరుపతిఆదిలాబాద్ కృష్ణా ఎక్స్‌ప్రెస్ (17405) చర్లపల్లి టెర్మినల్ నుంచి రాత్రి 8.10కి బయల్దేరుతుంది. బొల్లారం స్టేషన్‌లో రాత్రి 9.14కి ఆగుతుంది. ఆదిలాబాద్ నుంచి తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17406) బొల్లారం స్టేషన్‌కు ఉదయం 4.29కి, చర్లపల్లికి 5.45కి వస్తుంది. మార్చి 26 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. కాకినాడలింగంపల్లి ప్రత్యేక రైలు (07446) ఉదయం చర్లపల్లి నుంచి 7.20కి బయల్దేరుతుంది. గమ్యస్థానం లింగంపల్లికి 9.15కి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07445)లో లింగంపల్లి నుంచి సాయంత్రం 6.30కి బయల్దేరి చర్లపల్లికి 7.30కి చేరుతుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి జులై 1 వరకు అమల్లో ఉంటుంది. కాజీపేటహడాప్సర్ ఎక్స్‌ప్రెస్ (17014) చర్లపల్లికి రాత్రి 8.20కి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17013) చర్లపల్లికి తెల్లవారుజామున 3 గంటలకు వస్తుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 22 నుంచి అమల్లోకి వస్తుంది. లింగంపల్లివిశాఖపట్నం (12806) జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఉదయం 7.15కి చర్లపల్లికి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (12805) సాయంత్రం 6.05 గంటలకు చర్లపల్లి చేరుతుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 25 నుంచి అమల్లోకి రానుంది

# పాక్‌లో రైలు హైజాక్

కరాచీ: పాకిస్థాన్‌లో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు మంగళవారం చెలరేగిపోయారు. ప్రయాణికుల రైలుపై దాడికి దిగి, హైజాక్ చేశారు. ఆరుగురు భద్రతా సిబ్బందిని చంపేశారు. అయితే, ఈ సంఖ్య 30 దాకా ఉండొచ్చని అనధికార సమాచారం. మిలిటెంట్లు 182 మందిని బందీలుగా పట్టుకున్నారు. వీరిలో ఎక్కువమంది భద్రతా సిబ్బందే ఉన్నారు. దాడి సమయంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లో దాదాపు 500 మంది వరకు ప్రయాణికులున్నారు. కాగా, పాకిస్థాన్ భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని, 13 మంది మిలిటెంట్లను మట్టుబెట్టాయి. 80 మంది ప్రయాణికుల్ని సురక్షితంగా కాపాడాయి. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. సమస్యాత్మక బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వత ప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీస్థాయిలో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైలు డ్రైవరు సహా పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది.

**అందర్నీ చంపేస్తాం..**

ఈ దాడి తమ పనే అని వేర్పాటువాద మిలిటెంట్ గ్రూపు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. ప్రభుత్వం తమపై ఏదైనా మిలటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. భద్రతాదళాలు వెనక్కు తగ్గకపోతే అందరినీ చంపేస్తామని మిలిటెంట్లు బెదిరించారు. మహిళలు, చిన్నారులను విడిచిపెట్టినట్లు బీఎల్‌ఏ చెబుతున్నప్పటికీ.. వారిని రక్షణ కవచాలుగా వాడుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రక్షణ కోసం మరో రైలును అక్కడకు పంపించామని వివరించాయి. పాక్‌లోని బలోచిస్థాన్‌కు ఇరాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దులు ఉన్నాయి.









# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

## ఐజేయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్

**(ప్రజాస్ఫూర్తి, రంగారెడ్డి జిల్లా)** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్ మరియు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభ ప్రగతి రిసార్ట్స్ లో మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఐజెయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ, భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు, ఈ సంద ర్భంగా ఐజెయు మాజీ అధ్య క్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ విలువల తో కూడిన జర్నలిజం అవసరం ఉన్నదని ఆయన అన్నారు. జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవ హరి స్తున్న తీరు ఆక్షేపనీయంగా ఉన్నదన్నారు. జర్న లిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టా రు, తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల అనేకమంది జర్నలిస్టులమని చెప్పుకొని తిరుగుతూ వ్యవస్థ ను పలుచన పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపై జర్నలిస్టులు దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఉన్నదన్నారు. భారత రాష్ట్ర సమితి స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసేందుకు బాధ్యత తీసుకొని మీకు అండగా నిలబడతానని ఆయన జర్నలిస్టులకు భరోసానిచ్చారు.

*** జిల్లా జర్నలిస్టుల తరుపున 5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి 5 లక్షల చెక్కును అందజేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవుల పల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామనారాయణ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి,పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తు లోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు.జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా రక్షణకు అవసరమైన ప్రీమియమును అందజేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డికి యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డమీది బాలరాజు, యూసుఫ్ బాబా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపురం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



రాజాపేట, ప్రజాస్ఫూర్తి : రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధులలో నుండి రూ. 15 లక్షల విలువైన సిసి రోడ్లు పనులను మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, తాజామాజీ ఎంపీటీసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, తాజామాజి సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా జన రల్ సెక్రటరీ బల్ల యాదేష్, రాజపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బత్తెమ్ బాలరాజు, కుడుదుల బాలనర్స్, అదుపు భాస్కర్, చల్లూరు చిన్నపోశయ్య, కొన్నేరమచంద్రం, బతెం అశోక్, తమ్మలి అశోక్, వండే శ్రీను, తమ్మలి పెద్దిరాజు, రఘునాథపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



రాజాపేట, ప్రజాస్ఫూర్తి : రాజాపేట మండలం నమిళ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం డి బి ఎల్ ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రయాణికుల కు దాహార్తి తీర్చేందుకు నేమిల క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభించిన డిబిఎల్ ఆటోమొబైల్స్ యజమాని డోంకెన సంపత్ గౌడ్ ఏర్పాటు చేశారు. వేసవికాలం చాలా మంది ప్రయాణం చేస్తూ దాహంతో ఇబ్బంది పడుతున్నారని వారి దాహం తీర్చడానికి (చలివేంద్రం )ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, రాజపేట ఎస్. ఐ అనిల్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మాయకోటి రాజు, శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కోయ ఉపేందర్, మాజీ వార్డ్ సభ్యులు మంత్రి రాజు, పండుగ బాబు, వెంకటి మల్లయ్య, నేమిల రాజపేట గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ

చిన్నశంకరంపేట,ప్రజాస్ఫూర్తి 11: పది సంవత్సరాల లో చేయని అభివృద్ధిని మెదక్ నియోజకవర్గంలో 14 నెలలలోనే చేయడం జరిగిందని, మెదక్ ను ఒక ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయడం జరుగుతుందని విద్య వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తూ మెరుగుపరచడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం దరిపల్లి గ్రామ శివారులో కోటి పదిలక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వంతెన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని 10 సంవత్సరాలలో పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి 14 నెలలలోనే ఎన్నో అభివృద్ధి



పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు మెదక్ ను ఒక ఎడ్యుకేషన్ హబ్ గా తయారుచేసి విద్య వైద్యానికి ప్రాముఖ్యతనిస్తూ మెరుగుపరచడం జరుగుతుందని అన్నారు, 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని 25 ఎకరాలలో ఈ పాఠశాలను నిర్మించడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల ఈఈ సర్దార్ సింగ్, ఏఈ విజయ సారథి,మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, మాజీ సర్పంచ్లు రాజిరెడ్డి, సుధాకర్, నాయకులు అంజా గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, షేక్ అక్బర్,చిరంజీవి, రామయ్య, శ్రీనివాస్, బాలేష్, లక్ష్మయ్య, మహేష్, లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, పెంట రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, రాజు, నెల్లూరు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థులను ఎన్నుకున్న ఎమ్మెల్సీ ఓటర్లకు కృతజ్ఞతలు

*** ఏ ఎండకా గొడుగు పడుతున్న కమ్యూనిస్టు పార్టీలు**

*** బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్**

యాదాద్రి భువనగిరి, ప్రజాస్ఫూర్తి : భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయుల కృషితో రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలుపొందినట్లు ఈ సందర్భంగా శిరస్సు వంచి వందనాలు చెబుతున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఆయన రాజపేట విలేకరులతో మాట్లాడారు.



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అభివృద్ధి పనుల కోసం ఒక్క రూపాయి కూడా హెచ్చించలేదని, ఆరు గ్యారెంటీలు 66 పథకాలు 120 హామీలు తో కాలం వెల్లబుచ్చుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఒకప్పుడు టిఆర్ఎస్ తో దోస్తీ చేసిన కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీతో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే కాంగ్రెస్ పార్టీని పొగుడుతున్నారని కమ్యూనిస్టులు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులు వాళ్ళు చెప్పేది ఒక మాట చేసేది ఒక మాట అని ఆరోపించారు. వామపక్ష పార్టీలు రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ప్రత్యక్ష ఎన్నికల్లో డిపాజిట్ దక్కదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులు చేయడానికి ముందుకెళ్తుంటే అడ్డుకోవడం సబబు కాదని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు.

## వివాహ మహోత్సవానికి హాజరు కావాలని తిరుపతిరెడ్డికి ఆహ్వానం



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన భరత్ గౌడ్ వివాహ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కూన రవీందర్ గౌడ్, కూన శరత్ గౌడ్, కొడాలి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

*** ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రవేశపెడుతున్న సం దర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియో జకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అం దించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు.

# సింగరేణి సీఎండీ బలరాం కి ధన్యావాదాలు

*** ఏఏఎస్ జిల్లా ఇన్చార్జ్ బొడికల ప్రేమ్ దయాళ్**

*** ఇచ్చిన మాట ప్రకారం దేశ రక్షణ శాఖలో ఉద్యోగం చేసిన వైద్యుల నియామకం.**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి సంస్థలో నెలకొన్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని, సింగరేణియులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని పలు అంశాలపై ఆజాద్ అధికార్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ బొడికల ప్రేమ్ దయాళ్ జనవరి నెలలో సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఐఆర్ఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసి చేర్చించి వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి సుముఖత చూపారు. మెడికల్ బోర్డు పేరుతో దోచుకు తినడం, కార్మికుల కష్టం వృథా కాకుండా మెడికల్ బోర్డు నిర్వహణలో అవకతవకాలకు అవకాశం ఉండకుడదని, ఇందులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం దేశ రక్షణ శాఖలో ఉద్యోగం చేసిన వైద్యులను నియమించి వారిచే పారదర్శకంగా మెడికల్ బోర్డు నిర్వహణ చేపడతానని చీఫ్ మెడికల్ సర్వీస్ అధికారి నియామక నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల సంస్థ ఎండి బలరాం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.

# మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే పర్యటన



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లోని బండబావి ప్రాంతంలో జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు. బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం గురించి తదితర అంశాలపై జోనల్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కార్యచరణ చేపడుతామని, ప్రణాళిక ప్రకారంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ సీఈ భాస్కర్ రెడ్డి, ఎస్ ఈ నిత్యానంద, స్పోర్ట్స్ వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, ప్రాజెక్ట్స్ డీఈ ఉమారాణి, ప్రాజెక్ట్స్ ఈఈ రోహిణీ, ఏఈఈ భరత్ భూషణ్, డీఈ రూప, ఏఈ లింగరావ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, భానురి రాకేష్, వేణు గౌడ్, వాసుచారి, శ్యామ్, రాజు, సాయి, నరసింహ గౌడ్, కృష్ణ, బాలయ్య గౌడ్, చారి, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభ మిల్క్ కంపెనీ ఎదుట రైతుల ధర్నా

**- వల్లభతో భూగర్భజలాలు కాలుష్యమవుతున్నాయని ఆందోళన**

**- పాల కంపెనీ మూసివేసే వరకు ఊరుకోమని భీష్మించుకు కూర్చున్న గ్రామస్తులు**



చౌటుప్పల్, ప్రజస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ సమీపంలోని వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎదుట మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు మంగళవారం రాత్రి ధర్నా చేపట్టారు. వల్లభ పాల కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యంతో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై పంటలు పండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషితమైన నీరు త్రాగలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కంపెనీపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యంపై పిసిబి అధికారులకు ఫిర్యాదు చేయగా, తనిఖీలు నిర్వహించిన అధికారులు పాల కంపెనీకి నోటీసులు ఇచ్చారని, కంపెనీ యాజమాన్యం నెలరోజుల్లోగా అన్ని సరి చేసుకుంటామని చెప్పి, కంపెనీ తెరిచి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు పట్టించుకోలేదని అసహనం వ్యక్తంచేశారు. కాలుష్యమును విడుదల చేస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. వల్లభ మిల్క్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల అనారోగ్యాల పాలవుతున్నామని, భూగర్భ జలాలు కలుషితమై పంటలు దెబ్బతింటున్నాయని, తక్షణమే పాల కంపెనీని మూసివేసి తమ ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా చేపట్టారు. కంపెనీలోకి సాయంత్రం వచ్చే పాల వాహనాలను, కంపెనీ నుంచి బయటి ప్రాంతాలకు వెళ్లే వాళ్ల ప్యాకెట్ల వాహనాలను కూడా రైతులు అడ్డుకున్నారు. కంపెనీ వద్ద పరిస్థితిలో ఉద్రిక్తంగా మారాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. కానీ రైతులు తమ శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని తమ సమస్యల పరిష్కారం అయ్యేవరకు తాము చేపట్టిన ఆందోళనను కొనసాగిస్తామని రైతులు పేర్కొన్నారు. గేటు ముందు రైతులు చేపట్టిన ధర్నా కొనసాగుతోంది.

# ప్లాస్టిక్ సంచులు వద్దు, బట్ట సంచులు ముద్దు

*** తల్లి పేరున ఒక మొక్క నాటండి**

*** ( మా కే నామ్ ... ఏక్ పేఢ్ ) నినాదాలతో మార్మోగిన బాబు క్యాంప్**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం యూత్ అండ్ ఇకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ముగింపు సమావేశంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు నీరజ అధ్యక్షతన గ్రామ పంచాయతి కార్యాలయం లో జరిగింది. ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల కింద పడినటువంటి గింజలు సేకరించి సీడ్స్ బాల్స్ తయారుచేసి, వర్షాకాలం సమయంలో గుట్టల మీద ఖాళీ ప్రదేశాలలో వేయాలని , గింజలతో సీడ్ బాల్స్ తయారు చేసే పద్ధతులను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. సింగిల్ యూజ్ , యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలన్నారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టిన ఏక్ పేడ్ మాకే నామ్అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో వర్షపు నీటిని వడిసి పట్టుటకు ఇంకుడు గుంటలు తయారుచేయాలన్నారు. జీవవైవిధ్యం కొరకు వన్యప్రాణులను సంరక్షించుటకు ప్రతి ఇంటి ఆవరణలో పక్షుల కొరకు మట్టి చిప్పలో నీరు, ధాన్యం ,వాటికి ఆవాసాలు (గూళ్ళు) పెట్టాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ లలో నీరు తాగకుండా స్టీల్ కాపర్ బాటిల్స్ లలో నీరు తాగాలని, ప్రతి ఒక్కరూ వాతావరణం లో ఉన్న వాయు కాలుష్యం,నీటి కాలుష్యము, భూమి కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారించుటకు మొక్కలు నాటి, మహా వృక్షాలుగా చేయాలని ప్రతి ఒక్కరూ కాటన్ బాక్స్ ని వాడి పర్యావరణాన్ని కాపాడాలని వన్యప్రాణులు సంరక్షించు కోవాలని ముమ్మర ప్రచారం చేసి ఇంటింటికి మొక్కల్ని ,కాటన్ బ్యాగ్ లని అందిస్తూ ర్యాలీ నిర్వహించారు. విశిష్ట అతిది గ్రామ కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ బాబు కాంప్ విద్యార్థులు ఉపాద్యాయులు చాలా చురుకుగా వుండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నందుకు అభినందించారు. ప్రధానోపాద్యాయులు నీరజ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉత్సాహంగా సీడ్ బాల్స్ తయారు చేయడం నేర్చుకున్నారు. తమవంతుగా ఎన్నో రకాల విత్తనాలని సేకరించి తీసుకొని వచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి బట్ట సంచులను కుట్టుకొని వచ్చారు. ర్యాలీలో హ్యాబిటేషన్ లో ఉన్న ప్రతి ఇంటికి తిరిగి బట్ట సంచులను పంచి ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని సూచించారు. అమ్మ పేరుతో మొక్క నాటాలని తెలియజేశారు.ప్రతి ఇంట్లో ఇంకుడు గుంట ఉండాలని సూచించారు. చెట్లను పెంచి పక్షులను ఆహ్వానించాలని






ఎండాకాలంలో మూగజీవులకు నీటిని అందించాలని తెలియజేశారు.ర్యాలీలో భాగంగా గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీ సెక్రటరీకి కూడా బట్ట సంచులను బహుకరించడం మొక్కను బహుకరించారు. ప్రధానోపాధ్యాయురాలు నీరజా గ్రామపంచాయతీ ఆఫీసులో మొక్క నాటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునందిని , రమాదేవి , చందర్ రావు , షేక్ దస్తగిరి , వెంకటేశ్వర రావు , భీమా , దేవేంద్రర్ , స్టెల్లా , పుష్పా రాణి , శైలజ , సత్య వాణి , వెంకట లక్ష్మి , సౌందర్య , తిరుపతి , సింధు , నాగమణి తదితర టీచర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఒక్కపూట బడులు అమలుచేయాలి



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ డిడబ్ల్యూ వో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి. పద్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రాలకు అతి తక్కువ చిన్న వయసున్న పిల్లలు ఉంటారని పై గా అంగన్వాడీ కేంద్రంలో ఎటువంటి మౌలిక వసతులు లేవు కరెంటు సౌకర్యం లేదు ఫ్యాన్లు లేవు ఈ నేపథ్యంలో పిల్లలు ఎండల తీవ్రతను తట్టుకోలేరని అందుకే వారికి తక్షణమే ఒక్క పూట బడులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు ఈ నెల 15 తారీకు నుండి ఒక పూట బడులు నిర్వహించాలని చెప్పడం జరిగిందని అదే సందర్భంలో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలు అతి తక్కువ వయసున్న పిల్లలు ఎందుకు ఒక్క పూట బడులు మంజూరు చేయట్లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు గనుల ప్రాంతం ఎండల తీవ్రత ఈ జిల్లాలో ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఎండలు విపరీతంగా కొడుతున్నాయని పిల్లల పేరెంట్స్ ఎండలు బాగా ఉన్నాయి పిల్లలకి పంపించడం ఇబ్బంది సౌకర్యాలు మీకేంద్రాల్లో లేవు అని పిల్లలు తల్లిదండ్రులు అడుగుతున్నటువంటి పరిస్థితి ఉంది అన్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడి కేంద్రాలకు ఒక్క పూట బడులు మంజూరు చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. అంగన్వాడీలకు సమ్మె కాలం ఆమీలను అమలు చేయాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 18000 ఇవ్వాలని బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచాలని కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మార్చి 17 .18 రెండు రోజులు కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన దీక్షలు చేపడుతున్నామని ఐసిడిఎస్ డిడబ్ల్యూ వో కి వినతి పత్రం అందజేశారు.ఈ రెండు రోజులు జరిగే నిరసన దీక్షలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అప్ గ్రేడ్ టీచర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే. సత్యఅంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈ వెంకటమ్మ అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరర్స్ , భానుశ్రీ ,హేమలత రాజ్యలక్ష్మి, అచ్చమ్మ ,సావిత్రి ,రమ్య శేషికల పద్మ ,కనక తదితరులు పాల్గొన్నారు

# మయన్మార్ లో ఉన్న 283 మంది భారతీయ పౌరులను రక్షించిన భారత్..



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : లాభదాయకమైన ఉద్యోగ ఆఫర్ల పేరుతో మయన్మార్లో చిక్కుకుని సైబర్ నేరాలకు పాల్పడిన మొత్తం 283 మంది భారతీయ పౌరులను రక్షించి భారతదేశానికి తీసుకువచ్చారు. ఈ వ్యక్తులను మయన్మార్ లోని ఆన్ లైన్ మోసపూరిత కేంద్రాల నుండి విడుదల చేసి థాయిలాండ్ ద్వారా భారతదేశానికి తిరిగి పంపించారు.మయన్మార్, థాయిలాండ్లోని భారత రాయబార కార్యాలయాల అధికారులు, స్థానిక భద్రతా దళాల సహాయంతో, ఈ తరలింపును సులభతరం చేశారు. థాయిలాండ్లోని మే సోట్ నుండి భారత వైమానిక దళం విమానంలో భారతదేశానికి తిరిగి పంపబడిన రక్షించబడిన వ్యక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తో సహా వివిధ రాష్ట్రాలకు చెందినవారు నకిలీ ఉద్యోగ ఆఫర్లతో మయన్మార్తో సహా వివిధ ఆగ్నేయాసియా దేశాలకు ఆకర్షితులైన భారతీయ పౌరులను విడుదల చేసి స్వదేశానికి రప్పించడానికి భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు చేస్తోంది. ఈ వ్యక్తులు తరువాత మయన్మార్ థాయిలాండ్ సరిహద్దులోని ప్రాంతాలలో పనిచేస్తున్న స్కామ్ సెంటర్లలో సైబర్ నేరాలకు పాల్పడేలా ఇతర మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడేలా చేయబడ్డారనీ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలి

**కొలుకుల శశికళ జగన్**






జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో పోటీపడాలని జగద్గిరిగుట్ట డివిజన్ బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు కొలుకుల శశికళ జగన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని కన్యక పరమేశ్వరి ఆలయంలోని కమిటీ హాల్ లో స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కొలుకుల శశికళ జగన్ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు అన్ని రంగాలలో రాణించడానికి ప్రోత్సహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఉషారాణి, టీజీ బ్యాంక్ రఘునందన్ రావు, హరిప్రియ, సీఓ కిషోర్ కుమార్, డివిజన్ మహిళ నాయకురాలు వరమ్మ, సువర్ణ, కొలుకుల జ్యోతి, శాంతి, హైమావతి, పద్మ, మంజుల, శోభారాణి, ఝాన్సీ, మాధవి, సుజాత, లక్ష్మి, జ్యోతి. తదితరులు పాల్గొన్నారు.

# బాల తరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ లోని బాలతరంగ్ ప్రి అండ్ ప్రైమరీ పాఠశాలలో 12వ వార్షికోత్సవ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు తమ సంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను స్థానికులు ఆకర్షించారన్నారు. ఈ మేరకు యూకేజీ విద్యార్థులు స్నాత కోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ శంకరమంచి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నూర్జహాన్, కాలనీ కమిటీ మెంబర్ మున్నా కృష్ణమూర్తి, సత్యనారాయణ, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# వస్తువుల దొంగతనం పేరిటా ఆలయాన్ని అపవిత్రం చేశారు

*** మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్**

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : వస్తువుల దొంగతనం పేరిటా ఆలయాన్ని అపవిత్రం చేశారని మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం అర్ధరాత్రి రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్లోని శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఇద్దరు దుండగులు ఆలయంలో చొరబడి దొంగతనం పేరిటా ఆలయాన్ని అపవిత్రం చేయాడాన్ని నిరసనగా మంగళవారం ఆయన ఆలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని




నెలలుగా హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. గతంలో ముత్యాలమ్మ ఆలయం పై జరిగిన దాడికి హిందూ సమాజం అంతా భగ్గుమన్నడంతో అనాడు. ప్రభుత్వం హిందూ దేవాలయాల పరిరక్షణకు మేము తీసుకుంటామని, ఇలాంటివి తీరిగి పునరావృత్తం కాకుండ చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు.అనేక సార్లు ఇలాంటి దాడులు జరిగిన ప్పుడు పోలీసులు సైకోలు, దొంగలన్ని, దుర్మార్గులని, శాడిస్టులని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హిందూ దేవాలయాలపై, విశ్వాసాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఆలయాన్ని అపవిత్రం చేశారని కాపాడుకోవాలని ముందుకు వస్తే పోలీసులు పాశవికంగా దాడి చేసి తరిమి కొడుతున్నారని, తరిమికోట్టాల్సింది మన ధర్మం మీద దాడి చేసిన సైకోలు,. శాడిస్టులను, దుర్మార్గులను తరమికోట్లాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకోవాలన్నారు.. హిందూ దేవాలయాలను, హిందువుల మనోభావాలను కాపాడల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇది చివరి సంఘటన కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబిసి మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ జే.కె. శేఖర్ యాదవ్, నాయకులు రంగ శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు..
# తొలిసారి స్పందించిన అమృత

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు వెలువరించిన తీర్పుపై అమృత తొలిసారి స్పందించారు. ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత తమకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. తన హృదయం భావోద్వేగాలతో నిండి పోయిందని.. ఈ తీర్పుతోనైనా పరువు పేరిట జరిగే దారుణాలు ఆగుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తన బిడ్డ పెరుగుతున్నాడని, అతడి భవిష్యత్తును, తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మీడియా ముందుకు రాలేకపోతున్నట్లు తెలిపారు. దయచేసి తమను అర్థం చేసు కోవాలని కోరారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, న్యాయవాదులు, మీడియా సిబ్బందికి అమృత కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ జిల్లా



మిర్యాలగూడలో 2018లో జరిగిన ప్రణయ్ పరువు హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవితఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, రెండో అదనపు సెషన్స్ జిల్లా కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించడం అప్పట్లో సంచలనం రేపింది. ఈ కేసును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీస్ యంత్రాంగం.. విచారణ చేపట్టి ఎనిమిది మందిని నిందితులుగా పేర్కొంటూ 2019లో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాదాపు ఐదేళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా.. ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా సోమవారం నల్గొండ కోర్టు దోషులకు శిక్షలు ఖరారు చేస్తూ తుది తీర్పు వెలువరించింది.

## గండిపేటలో కారు బీభత్సం.. ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

*** ఐదుగురికి తీవ్రగాయాలు**

హైదరాబాద్: నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎంజీ ఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపొలిస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు



నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ
# గ్యారంటీలపై కర్ణాటక అసెంబ్లీలో చర్చ

బెంగళూరు: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై మంగళవారం కర్ణాటక అసెంబ్లీలో చర్చ జరిగింది. కర్ణాటక ప్రభుత్వం తమ 5 గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికీ కేబి నెట్ హోదా కల్పించడంపై విపక్షాలు మండిపడ్డాయి. ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణకు స్థానిక ఎమ్మెల్యేలను నియ మించకుండా, పార్టీ సభ్యుల కోసం కోట్లను ఖర్చు చేస్తున్నట్లు భాజపా సభ్యుడు ఎంపీ కృష్ణప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్ కలగచేసుకుని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను సభలో ప్రస్తావించారు. 'గ్యారంటీల అమలుకు డబ్బు సమా కూర్చటం ఎంత సవాలో తాను సీఎం అయిన తర్వాతే తెలిసొచ్చిందని, మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే స్వయంగా వ్యాఖ్యానించారు. ఏటా రూ.18వేల కోట్లు పింఛన్లు, వేతనాలకు చెల్లిస్తూ గ్యారం టీల వ్యయాన్ని మోయటం భారమని ఒప్పుకొన్నారు. ఈ గ్యారంటీలపై జాతీయ స్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా





కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. గ్యారంటీల అమలు కష్టమని పక్క రాష్ట్ర సీఎం అభిప్రాయపడుతుంటే, మీ (కర్ణాటక కాంగ్రెస్) కార్యకర్తలకు ఈ గ్యారంటీ అమలు పేరిట 5ఏళ్లలో రూ.50కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యారు' అని ఆర్.అశోక్ తీవ్రంగా విమర్శించారు.మరో భాజపా సభ్యుడు ఎం.సతీశ్‌రెడ్డి కూడా ఆంధ్రప్రదేశ్‌లో గత వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి సర్కారు సొమ్మును గత వైసీపీ ప్రభుత్వం వృథా చేసిందని గుర్తు చేశారు. విపక్ష సభ్యుల వాదనలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బదులిస్తూ సర్కారు పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పార్టీ కార్యకర్తలు సహకరిస్తే తప్పేమిటని ప్రశ్నించగా, డీసీఎం సమర్థనపై విపక్ష సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది.

## రెండు ప్యాకేజీలుగా హైదరాబాద్-మచిలీపట్నం జాతీయ రహదారి నిర్మాణం

**: మంత్రి కోమటిరెడ్డి**

దిల్లీ: రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ ఆర్ఆర్)కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్నిక్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ''సంగారెడ్డి భువనగిరి చౌటుప్పల్ వరకు ఆర్ఆర్ఆర్ టెండర్ల ప్రక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా



విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు'' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# తెలంగాణ గ్రూప్2 ఫలితాల్లో టాప్ 10 ర్యాంకర్లు వీరే..

తెలంగాణ గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 600 మార్కులకు పరీక్షలు జరగ్గా.. నారు వెంకట హర్షవర్దన్ అనే విద్యార్థి 447.088 మార్కులతో తొలి ర్యాంకుతో మెరవగా.. వడ్లకొండ సచిన్ రెండో ర్యాంకు, బి. మనోహర్ రావు మూడో ర్యాంకులతో సత్తా చాటారు. టాప్ 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం. రాష్ట్రంలో 783 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి గతేడాది డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించిన టీజీపీఎస్సీ.. మంగళవారం మధ్యాహ్నం ఫలితాలు విడుదల చేసిన విషయం తెలిసిందే.

**టాప్ -10 ర్యాంకర్ల జాబితా ఇదే..**

1. నారు వెంకట హర్షవర్దన్ (447.088 మార్కులు)
2. వడ్లకొండ సచిన్ (444.754 మార్కులు)
3. బి మనోహర్‌రావు (439.344 మార్కులు)
4. శ్రీరామ్ మధు (438.972 మార్కులు)
5. చింతపల్లి ప్రీతమ్ రెడ్డి (431.102 మార్కులు)
6. అఖిల్ ఎర్రా (430.807 మార్కులు)
7. గొడ్డేటి అశోక్ (425.842 మార్కులు)
8. చిమ్ముల రాజశేఖర్ ( 423.933 మార్కులు)




9. మేకల ఉపేందర్ (423.119 మార్కులు)
10. కరింగు నరేష్ (422.989 మార్కులు)

## లిఫ్ట్ వచ్చిందనుకుని అడుగుపెట్టి..
# సిరిసిల్లలో కమాండెంట్ మృతి

సిరిసిల్ల: సిరిసిల్లలో ఓ భవనంలో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. లిఫ్ట్ వచ్చిందనుకుని లోపలికి అడుగుపెట్టడంతో 17వ పోలీసు బెటాలియన్ కమాండెంట్ గంగారాం (58) కిందపడ్డారు. మూడో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్‌పై ఆయన పడటంతో తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించేలోపే గంగారాం మృతిచెందారు. స్నేహితుడిని కలిసి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గంగారాం స్వస్థలం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం.



## నదుల వద్ద సబ్బుల విక్రయాలు బంద్.. కర్ణాటక సర్కారు నిర్ణయం

బెంగళూరు:నదులు, సరస్సుల వద్ద కాలుష్యాన్ని నివారించేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటికి 500 మీటర్ల పరిధిలో సబ్బులు, షాంపుల విక్రయాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ కండ్రే ఆదేశాలు జారీ చేశారు. అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ..'యూజ్ అండ్ త్రో సంస్కృతి' ప్రబలంగా ఉందన్నారు. ''దేవాలయాల సమీపంలోని నదులను సందర్శించే భక్తులు స్నానాలు ఆచరిస్తారు. షాంపూ ప్యాకెట్లు, వాడేసిన సబ్బులు వాటివద్ద వదిలేస్తారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లోని నది, సరస్సు, ఇతర నీటి వనరులకు 500 మీటర్ల దూరంలో సబ్బులు, షాంపూ, కాలుష్యానికి కారణ మయ్యే ఇతర వస్తువుల విక్రయాలు చేపట్టకుండా చూడాలి. అదేవిధంగా భక్తులు తమ దుస్తులను నీటిలో వదిలేయకుండా చర్యలు తీసుకోవాలి'' అని ఆదేశించారు.

## త్వరలో భారత్‌లో ఎలాన్ మస్క్ శాటిలైట్ ఇంటర్నెట్..

# స్పేస్‌ఎక్స్‌తో ఎయిర్‌టెల్ డీల్..!




**న్యూఢిల్లీ:** స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్‌నెట్‌ను భారత్‌కు తీసుకువచ్చేందుకు ఎయిర్‌టెల్ ఎలాన్ మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ విషయాన్ని ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ పేర్కొంది. దాంతో తమ యూజర్లకు స్టార్‌లింక్ హైస్పీడ్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించనున్నట్లు చెప్పింది. అయితే, స్టార్‌లింక్ శాటిలైట్ కమ్యూనికేసన్ సేవలకు కేంద్రం అనుమతి ఇస్తేనే ఈ ఒప్పందం అమలు ఆధారపడి ఉంటుందని ఎయిర్‌టెల్ వెల్లడించింది. భారత్‌లోని యూజర్లకు స్టార్‌లింక్ సేవలను అందించేందుకు స్పేస్‌ఎక్స్‌తో కలిసి పని చేయడం ఓ కీలకమైన మైలురాయని, తర్వాతి తరం శాటిలైట్ కనెక్టివిటీని యూజర్లకు అందించాలనే తమ నిబద్ధతకు ఇది తార్కాణమని ఎయిర్‌టెల్ ఎండీ, వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్ పేర్కొన్నారు.

స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం నేపథ్యంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు కలుగుతుంది. దాంతో ప్రతి వ్యక్తికి, వ్యాపారాలకు, కమ్యూనిటీలకు వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది. ఒప్పందం మేరకు ఎయిర్‌టెల్ రిటైల్ స్టోర్స్‌లో స్టార్‌లింక్ పరికరాలు అందుబాటులోకి ఉంటాయి. ఎయిర్‌టెల్ స్టోర్స్‌లో స్టార్‌లింక్ పరికరాలను విక్రయిస్తారు. వాటితో ఎయిర్‌టెల్ వినియోగదారులకు నేరుగా స్టార్‌లింక్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందుతాయని విట్టల్ పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ ఇప్పటికే శాటిలైట్ ఇంటర్నెట్‌ను అందిస్తోంది. యూటెల్‌సాట్ వన్‌వెబ్‌తో భాగస్వామ్యంతో ఇంటర్నెట్ సేవలను అందిస్తున్నది. తాజాగా స్టార్‌లింక్‌తో ఒప్పందం నేపథ్యంలో మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ కవరేజ్ విస్తరించనున్నది.

# భారీగా పడిపోయిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు..!

### 52 వారాల కనిష్ఠానికి చేరిన షేర్ ధర..!



**ముంబై:** వరుసగా ఐదోరోజు ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయాయి. ఉదయం ట్రేడింగ్‌లో బ్యాంక్ షేర్లు 25శాతం తగ్గాయి. ప్రైవేటురంగ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించిన నేపథ్యంలో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మంగళవారం ఉదయం ఇండస్‌ఇండ్ షేర్లు మధ్యాహ్నం 1.45 గంటలకు రూ.226.90 తగ్గి ఒక్కో షేరు ధర రూ.673.60 చేరి.. 52 వారాల కనిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంపెనీ షేరు రూ.227.70 తగ్గి.. ఒక్కో షేరుకు రూ.673కి చేరింది. సోమవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన ప్రక్రియల అంతర్గత సమీక్ష సందర్భంగా ఖాతాల బ్యాలెన్స్‌లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించినట్లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ పేర్కొంది. ముంబయికి చెందిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించామని అంతర్గత సమీక్షలో పేర్కొంది. దాంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు అంచనా వేసింది. ఇది రూ.1,530 కోట్ల నష్టానికి సమానం అన్నమాట. బ్యాంక్ ప్రకటన షేర్లపై ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే షేర్లు 25శాతం వరకు పతనమయ్యాయి. ఫలితంగా బ్యాంక్ మార్కెట్ విలువ ఏకంగా రూ.14వేల కోట్లు తగ్గింది. గతేడాది డిసెంబర్ నాటికి బ్యాంక్ నికర విలువ రూ.65,102 కోట్లుగా ఉన్నది. సెప్టెంబర్ 2023లో ఆర్‌బీఐ జారీ చేసిన సూచనల మేరకు ఈ సమీక్ష జరిగింది. ఈ విషయాన్ని ఆడిటర్ పరిశలిస్తుందని.. మార్చి 2025 నాటికి నివేదిక వస్తుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. అయితే, ప్రతికూల ప్రభావాన్ని తట్టుకోగలమని బ్యాంక్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు సోమవారం దాదాపు నాలుగుశాతం పడిపోయాయి.

# నిస్సాన్‌కు సీఈవో మకోటో ఉచిడా రాజీనామా..!




**జపాన్:** ప్రముఖ జపాన్ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ కంపెనీకి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మకోటో ఉచిడా రాజీనామా చేశారు. కంపెనీ ఆర్థిక ఫలితాలు నిరాశజనకంగా ఉండడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉచిడా స్థానంలో ప్రస్తుతం కంపెనీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న ఇవాన్ ఎస్పినోసా కొత్త సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారని నిస్సాన్ పేర్కొంది. ఉచిడా కంపెనీ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. నిస్సాన్ జనరల్ షేర్ హోల్డర్ల సమావేశం వరకు పదవిలో కొనసాగుతారు. గత నెలలో హోండా మోటార్ కంపెనీతో జాయింట్ హోల్డింగ్ కంపెనీని ఏర్పాటుకు సంబంధించిన చర్చలను ఉచిడా నిలిపివేశారు.

ఈ నిర్ణయం తర్వాత భవిష్యత్ గురించి ఊహాగానాలున్నాయి. జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ కంపెనీలైన హోండా, నిస్సాన్ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాయి. విలీనానికి తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు గత ఫిబ్రవరిలో కంపెనీలు ప్రకటించాయి. విలీన చర్చలపై ఇక ముందుకు వెళ్లకూడదని బోర్డులు నిర్ణయించాయని పేర్కొన్నాయి. ఈ క్రమంలో మూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు బ్రేక్ పడినట్లయ్యింది. ప్రపంచ వాహన మార్కెట్‌లో పెరిగిన పోటీని తట్టుకునేందుకు మూడు కంపెనీలు ఏకమవ్వాలని భావించామని.. ప్రస్తుత చర్చలు సాగుతున్న తీరు మాత్రం నిస్సాన్ సత్తాను పూర్తి స్థాయిలో రాబట్టలేదని.. నిస్సాన్‌ను హోండా అనుబంధ విభాగంగా మార్చే ప్రతిపాదనకు ఒప్పుకోమని ఉచిడా పేర్కొన్నారు.

అయితే, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరిశోధన ప్రాజెక్టులపై రెండు కంపెనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిస్సాన్ 80 బిలియన్ యెన్ (సుమారు 540 మిలియన్ డాలర్లు) నష్టాన్ని అంచనా వేసింది. ఇక సీఈవో రాకతో నిస్సాన్ వ్యూహంలో మార్పులు ఉండవచ్చని.. కొత్త నాయకత్వంలో ఆర్థికంగా మెరుగైన పనితీరు కనబరుస్తుందని.. మార్కెట్‌లో తన స్థానం బలోపేతమవుతుందని కంపెనీ అంచనా వేస్తున్నది.

# పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం అమలు

### మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా బుమ్రా

**ముంబై:** ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టీ20 లీగ్ 18వ ఎడిషన్ కోసం సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సిద్ధంగా ఉన్నాయి. కానీ, ముంబై ఇండియన్స్ డబుల్ దెబ్బను చవిచూసింది. ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉండగా, ఇప్పుడు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడు. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్‌కు హార్దిక్, బుమ్రా జట్టుతో ఉండరు. ఇటువంటి పరిస్థితిలో, ప్లేయింగ్-11 ఎలా ఉంటుంది, జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు అభిమానులను వేధిస్తున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ముంబై ఇండియన్స్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని బిగ్ షాక్ తగిలింది. అంటే, తొలి మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆడడు. అందుకు గల కారణం హార్దిక్ పాండ్యాపై నిషేధం అమలులో ఉందన్నమాట. అందుకు గల కారణం, ఐపీఎల్ 2024తో ముడిపడి ఉంది. ముంబై జట్టు నిర్ణీత సమయం మేరకు బౌలింగ్ చేయడంలో విఫలమైంది. దీంతో పలుమార్లు ఇలా చేయడంతో థర్డ్ అంపైర్ ముంబై కెప్టెన్‌ను ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ నుంచి నిషేధించారు. దీంతో హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ ఆడడు. ఈసారి ముంబై జట్టులో ఓపెనింగ్ కోసం రోహిత్ శర్మ పేరును ఖరారు చేయనున్నారు. రోహిత్ భాగస్వామిగా విల్ జాక్స్ పేరు వినిపిస్తోంది. ర్యాన్ రికెల్టన్ కూడా ఓ ఆప్షన్. కానీ జాక్స్ అతని కంటే మెరుగ్గా ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఇంగ్లీష్ ఆటగాడు రోహిత్‌తో కలిసి ఓపెనింగ్ చేయగలడు. మిడిల్ ఆర్డర్- తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రాబిన్ మింజ్ ముంబై ఇండియన్స్ తరఫున హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడకపోవడంతో, జట్టు ఆధిక్యం సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉండవచ్చు. సూర్య జట్టు తరపున మిడిలార్డర్‌లో కూడా బ్యాటింగ్ చేస్తాడు. దీనితో పాటు, ముంబై మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మను, వికెట్ కీపర్‌గా రాబిన్ మింజ్‌ను చేర్చుకోవచ్చు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడడు. ఇటువంటి పరిస్థితిలో, ముంబై ఇండియన్స్ తరపున ఆల్ రౌండర్ పాత్రలో నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్‌లకు కీలక బాధ్యత ఉంటుంది. వారిద్దరూ హార్దిక్ లాగా ప్రమాదకరమైన ఆల్ రౌండర్లు కాకపోయినా, ఎక్కడో ఒక చోట హార్దిక్ లేకపోవడాన్ని భర్తీ చేసే బాధ్యత వారిద్దరికీ ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ముంబై ఇండియన్స్ బౌలింగ్‌కు పెద్ద లోటు కావచ్చు. మొదటి మ్యాచ్‌లో బౌలింగ్ యూనిట్ గురించి మాట్లాడుకుంటే, కర్ణ్ శర్మ స్పిన్ బౌలర్‌గా ఉండగలడు. కాబట్టి దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్ , లిజార్డ్ విలియమ్స్ పేర్లను ఫాస్ట్ బౌలింగ్ దాడిలో చేర్చవచ్చు. ఈ బౌలర్లు మొదటి మ్యాచ్‌లో జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఆడతారు. దీనితో పాటు, ముజీబ్ ఉర్ రెహమాన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించవచ్చు. అతను విల్ జాక్స్ స్థానంలో రాగలడు.



**మొదటి మ్యాచ్ కి ముంబై ఇండియన్స్ ప్రాబబుల్ ప్లేయింగ్-11**

రోహిత్ శర్మ, విల్ జాక్స్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రాబిన్ మింజ్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, లిజాద్ విలియమ్స్, ముజీబ్ ఉర్ రెహమాన్ (ఇంపాక్ట్ ప్లేయర్).

# నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

### టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్



**కోల్‌కతా:** కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది. కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను. దేశవాళీ క్రికెట్‌లో వరుసగా మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడం ఎంత ముఖ్యమో నాకు తెలుసొచ్చింది. ఈ ఏడాది ఆరంభంలోనే నా సమస్యలను గుర్తించాను. ఈ విషమ దశ నుంచి నేను బయటపడిన విధానం, ఈ పరిస్థితులను నేను హ్యాండిల్ చేసిన తీరు.. మరీ ముఖ్యంగా నన్ను నేను నమ్ముకోవడం చాలా సంతోషాన్నిచ్చింది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

### ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును

# వరుణ్‌కే అందించేవాడిని

### టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్



**న్యూఢిల్లీ:** మొదటి నుంచి చివరి మ్యాచ్ వరకూ ఎంతో అద్భుతంగా ఆడి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది రోహిత్ సేన. ఫైనల్ మ్యాచ్‌లో కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రోహిత్ శర్మను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించగా, న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అయితే, ఈ విషయంపై టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. రచిన్‌కు బదులుగా టీమ్‌ఇండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఈ అవార్డుకు ఎంచుకోవాల్సిందని ఆయన అభిప్రాయపడ్డాడు. రీసెంట్‌గా తన యూట్యూబ్ ఛానల్ 'యాష్ కి బాత్'లో అశ్విన్, వరుణ్‌పై తన స్టైల్‌లో ప్రశంసలు కురిపించాడు. "ఏదేమైనా, నా దృష్టిలో ఛాంపియన్స్ ట్రోఫీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' మాత్రం వరుణ్ చక్రవర్తే. తను టోర్నీ మొత్తం ఆడకపోవచ్చు. అయితే ఆడిన మ్యాచ్‌లో పెద్ద ఎఫెక్టే చూపించాడు. వరుణ్ లేకపోతే టీమ్‌ఇండియా గేమ్ మరోలా ఉండేదేమో! తను నిజంగానే ఓ 'ఎక్స్' ఫ్యాక్టర్. గ్లెన్ ఫిలిప్స్‌ను అతడు ఔట్ చేసిన విధానం అద్భుతం. నేనే జడ్జినైతే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును వరుణ్‌కే అందించేవాడిని. అందుకు అతడు కచ్చితంగా అర్హుడే" అని చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేస్తున్న టైమ్‌లో వరుణ్ చక్రవర్తిని ముందుగా తీసుకురావడంపై అశ్విన్ చేసిన పోస్ట్ విమర్శలకు దారితీసింది. ఆ విషయం ఇది తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, ఇదేం సరైన నిర్ణయం కాదంటూ ఆయన పేర్కొన్నాడు. ఇప్పుడు ఇలా మాట్లాడటం వల్ల పలువురు అభిమానులు అశ్విన్‌పై నెట్టింట మండిపడుతున్నారు. ఈ క్రమంలో తన పోస్ట్‌పై అశ్విన్ తాజాగా క్లారిటీ ఇచ్చాడు. "నేను పెట్టిన ట్వీట్ కెప్టెన్సీ గురించి అని భావించడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే అభిమానుల పిచ్చితనం ఇది. వరుణ్‌ను ముందుగానే బౌలింగ్ అటాక్‌లోకి తేవాలని, న్యూజిలాండ్ ఆటతీరు మనపై ఎలా ఒత్తిడి తెచ్చిందో చెప్పడానికే నేను ఆ ట్వీట్ వేశాను" అని క్లారిటీ ఇచ్చాడు.

# జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!




**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఈ నెల మూడో వారంలో, 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ? మజాను ఆస్వాదించిన క్రికెట్ ప్రియులు, ఇప్పుడు ఐపీఎల్ కొత్త సీజన్‌పై దృష్టి పెట్టారు. క్రికెట్ అభిమానుల కోసం, ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో 100 రూపాయల రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. కొన్నాళ్ల క్రితం లాంచ్ అయిన ఈ కొత్త ప్లాన్ "డేటా ఓన్లీ" రీఛార్జ్ ప్యాక్. దీనిలో 100 రూపాయల రీఛార్జ్‌తో మీకు 5 జీబీ డేటా, 90 రోజుల జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ? లభిస్తుంది. డేటా ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ ప్రస్తుతం జియో రీఛార్జ్ ప్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉంది. జియో సినిమా డిస్నీ హాట్‌స్టార్ విలీనం తర్వాత, రిలయన్స్ జియో తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి బేసిక్ జియో సినిమా బెనిఫిట్‌ను తొలగించింది. ఈ నేపథ్యంలో, మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 18వ సీజన్ ఫీవర్‌ను మీరు మిస్ కాకూడదు అనుకుంటే జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ ప్యాక్ తీసుకుంటే 90 రోజులు చెల్లుబాటు గడువు ఉంటుంది. దీనిలో యూజర్‌కు మొత్తం 5 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్ లభిస్తుంది.

5 జీబీ పరిమితి అయిపోయిన తర్వాత కూడా డేటా అందుబాటులో ఉంటుంది. కాకపోతే, అప్పుడు ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్ కు పరిమితం అవుతుంది. జియో 100 రూపాయల ప్రీపెయిడ్ ప్లాన్‌ను బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. దీని ద్వారా మీరు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టీవీలో 1080 రిజల్యూషన్‌లో 90 రోజుల పాటు కంటెంట్ చూడవచ్చు. ఇది అభిమానులకు బెస్ట్ ఆప్షన్ అవుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనిలో కాలింగ్ లేదా ఎస్ఎంఎస్ సౌకర్యం ఉండదు. జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన ఈ కొత్త 'డేటా ఓన్లీ ప్యాక్'ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారులు బేస్ ప్లాన్ తీసుకోవాలి లేదా మీ ఫోన్‌లో ఇప్పటికే ఉండాలి. ఐపీఎల్ ప్రియుల కోసం మరో రెగ్యులర్ ప్లాన్ కూడాలో లిస్ట్ అయి ఉంది, దానిలోనూ జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఆ ప్లాన్ ధర 149 రూపాయలు, 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దీనిలో కంటెంట్‌ను కేవలం ఒక్క పరికరంలో మాత్రమే చూడగలరు. ఇది ప్రీమియం ప్లాన్ కాదు కాబట్టి ప్రకటనలు కూడా ఉంటాయి. అయితే, 100 రూపాయల ప్లాన్‌లో, వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ స్మార్ట్‌టీవీ రెండింటిలోనూ మ్యాచ్‌లను చూడొచ్చు. ఇంకా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న వెబ్ సిరీస్‌లు, సినిమాలను కూడా 1080పీ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. దీనితో పోలిస్తే, జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్‌కు సమానమైన స్టాండ్ ఎలోన్ రీఛార్జ్ ప్లాన్ మరొకటి ఉంది, దాని ధర 299 రూపాయలు.

# అమ్మాయిల చేతులకి బంగారు అల్లికలు!



చేతినిండుగా రంగురంగుల మట్టిగాజులెన్ని వేసుకున్నా బంగారు గాజుల లుక్కే వేరు కదా. పుత్తడి రేటు పెరిగేకొద్దీ దానిమీద అమ్మాయిలకు మరింత ఇష్టం పెరుగుతున్నట్లుంది. అందుకే వాటిల్లో రోజుకో డిజైన్ పుట్టుకొస్తుంటుంది. తాజాగా తాటాకు బుట్టలూ అమ్మాయిల జడలూ పురితాళ్ల అల్లికలతోపాటు సాదా ట్యూబ్ డిజైన్లూ అమ్మాయిల చేతుల్ని అలంకరిస్తున్నాయి. అవునండీ... 'కాదేదీ డిజైన్‌కనర్హం' అన్నట్లుగా ఈ రకమైన డిజైన్లతోనూ గాజుల్నీ కడాల్నీ రూపొందిస్తున్నారు నగల తయారీదారులు. కోమలంగా ఉండే అమ్మాయిల చేతులకి ఈ బుట్టల అల్లికలేమిట్రా అని చూసేవాళ్లు అనుకోకుండా వాటికి అక్కడక్కడా కెంపూ లేదా పచ్చ రాళ్లను పొదిగి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. దాంతో ఈతరం అమ్మాయిలు వీటిని ఇష్టంగా వేసుకుంటూ కొత్తదనానికి సై అంటున్నారు. మరి మీకూ నచ్చాయా!















# పోషకాల 'కిస్‌మిస్'!



**ఇంట్లో పాయసం, పరమాన్నం.. వంటివి చేసినప్పుడు అందులో కిస్‌మిస్/ఎండు ద్రాక్ష వేయడం మనకు అలవాటే! అయితే వీటిని తింటే బరువు పెరుగుతామేమోనన్న భయం కొంతమందిలో ఉంటుంది. కానీ మితంగా తింటే కిస్‌మిస్ వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి..**

* పోషకాలు మెండుగా ఉండే ఆహార పదార్థాల్లో కిస్‌మిస్ కూడా ఒకటి. రక్తంలో ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరగాలంటే ప్రొటీన్లు అవసరం. ఇవి ఎక్కువగా ఉండే కిస్‌మిస్ ఇందుకు దోహదం చేస్తుంది. అలాగే ఇందులో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల హెమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇక పొటాషియం, ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లూ ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయి.
* ఆకలిగా ఉన్నప్పుడు, అలసటగా అనిపించినప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందచ్చు. వీటిలో కార్బోహైడ్రేట్లు, సహజసిద్ధమైన చక్కెరలు పుష్కలంగా ఉండడమే దీనికి కారణం. క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్న వారు కిస్‌మిస్ తీసుకోవడం వల్ల అలసట దరిచేరకుండా, శరీరం శక్తిని కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు.
* ఎముకలు బలంగా ఉండాలంటే శరీరానికి 'బోరాన్' అనే పదార్థం చాలా అవసరం. ఇది కిస్‌మిస్‌లో ఎక్కువగా దొరుకుతుంది. ఎముకలకు దృఢత్వాన్ని అందించడంతో పాటు మెనోపాజ్ దశలో ఎదురయ్యే 'ఆస్టియోపొరోసిస్' సమస్యను నివారించడంలో ఇది సమర్థంగా పనిచేస్తుంది.
* దంతక్షయం, పళ్లు పుచ్చిపోవడం, పెళుసు బారడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టాలంటే కిస్‌మిస్‌ని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే. కిస్‌మిస్‌లో ఉండే ఔషధ గుణాలు నోటి బ్యాక్టీరియాను నిర్మూలించి, దంతాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.
* కిస్‌మిస్‌లో ఉండే విటమిన్ 'ఎ', బీటా కెరోటిన్, బీటా కెరోటినాయిడ్.. వంటి పోషకాలు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బయోటిక్ గుణాలు.. వివిధ అనారోగ్యాల బారిన పడకుండా కాపాడతాయి.



# రికార్డులు సృష్టిస్తున్న ఛావా



### బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

**టాకీస్:** విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్టులు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.

## దెబ్బకొట్టిన క్లైమాక్స్ సెంటిమెంట్

**టాకీస్:** సూపర్ స్టార్ మహేష్ బాబుకి టాలీవుడ్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం మహేష్.. రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ సినిమా ఎలా ఉంటుంది, ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు.అయితే క్లైమాక్స్ లో మొత్తం అందరూ చనిపోతారు. హీరో మహేష్ బాబు, హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కూడా పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో సినిమా ఎండ్ అయిపోతోంది. అయితే ఇది మహేష్ ఫ్యాన్స్‌ని నిరాశకు చేసింది. పెద్ద గొడవ చేశారు. సెకండ్ షో సమయానికి డిజాస్టర్ అన్నారు. దాంతో ప్రొడక్షన్ టీం హడావుడిగా






తాజాగా మహేష్ మూవీ క్లైమాక్స్‌లకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. మహేష్ బాబు నటించిన బాబీ సినిమా కోసం రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. ఇప్పటి జనరేషన్ వాళ్లకి ఈ విషయం తెలియదు. మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ జంటగా శోభన్ దర్శకత్వంలో 2002లో బాబి సినిమా రూపొందింది.

సినిమా మహేష్ నటించిన తొలి లవ్ స్టోరీ మూవీ కాగా, ఈ సినిమాకి మణిశర్మ మ్యూజిక్ అందించారు. ప్రకాష్ రాజ్, రఘువరన్, బ్రహ్మానందం, సునీల్, రవిబాబు ఇలా భారీ కాస్టింగ్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు.'టక్కరి దొంగ ' లాంటి కౌబాయ్ మూవీ తరువాత మహేష్ నుండి వచ్చిన ఈ మూవీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారు. అందుకు కారణం మరో చిన్న సీన్ షూట్ చేసి క్లైమాక్స్ మార్చేశారు. దాని ప్రకారం సినిమాలో ఆర్తి అగర్వాల్ తండ్రి ప్రకాష్ రాజ్ వచ్చి పోలీస్ కాల్పుల్లో గాయపడిన మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టు చూపిస్తారు. ఇక చివరికి ఇద్దరికి పెళ్లి చేసి శుభం కార్డ్ వేస్తారు. అలా చేసిన కూడా సినిమా రిజల్ట్ మారలేదు. ఈ సినిమా రిలీజ్ అయిన మూడు నెలల గ్యాప్‌లో ఒక్కడు చిత్రం రిలీజ్ అయి మహేష్ కెరియర్‌ని పూర్తిగా మార్చి వేసింది. ఫ్యాన్స్ కు 'ఒక్కడు ' ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఆ సక్సెస్ తో 'బాబీ ' గాయాన్ని మర్చిపోయారు ప్రిన్స్ అభిమానులు.




## ఒడిషాలో నటి ప్రియాంక చోప్రా

### రాజహౌళి సినిమాపై సర్వత్రా చర్చలు

**టాకీస్:** ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో

నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.




## అనసూయ గోల్డెన్ రాయల్ లుక్.. స్టన్నింగ్

టాకీస్: అనసూయ భరద్వాజ్.. నాన్ గ్లామర్ లుక్‌లో కూడా తనదైన స్టైల్‌తో కట్టిపడేస్తుంటుంది. ఎప్పుడూ ట్రెండీ లుక్స్‌లో దర్శనమిచ్చే ఈ భామ ఈసారి సంప్రదాయ వస్త్రధారణలో కనిపించింది. ఆకుపచ్చ-బంగారు రంగుల పట్టు చీరలో, జరీ అంచుతో మెరిసిపోతూ, విలక్షణమైన ఆభరణాలతో, గజ్జెలు, బిగిన గాజులతో సంప్రదాయాన్ని చాటింది. ఈ ఫోటోషూట్‌లో అనసూయ తన ఎక్స్‌ప్రెషన్స్‌తో, హావభావాలతో మరోసారి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. రెడ్ బ్యాక్‌డ్రాప్ ముందు కూర్చొని, ఖద్దరు సెట్‌లో రాజసంగా కనిపించిన అనసూయ.. తన హుందాతనాన్ని, సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా కనిపించింది. వెండితెరపై ఎప్పుడూ స్టైలిష్ లుక్స్‌లో కనిపించే ఆమె ఈసారి రాయల్ లుక్‌లో సరికొత్త అందాన్ని చూపించింది. క్లాసిక్ డిజైన్ బ్లౌజ్, మట్టి రంగుల్లో తళుకులీనే నాజూకైన నగలు ఆమె అందాన్ని మరింత పెంచాయి. కెమెరా ముందు అనసూయ ఇచ్చిన స్టిల్స్ చూస్తుంటే ఆమె స్టైలింగ్‌కు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టిందని అర్థమవుతోంది. ఆమె చూపులు, హుందాతనం కలిగిన భంగిమలు.. ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోషూట్‌ను షేర్ చేసిన అనసూయపై అభిమానులు కామెంట్స్, లైక్స్‌తో ఓ రేంజ్‌లో స్పందిస్తున్నారు. ట్రెండీ దుస్తులు, మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌తోనే కాకుండా.. ఇలాంటి సంప్రదాయ సాంప్రదాయ దుస్తుల్లో కూడా అనసూయకు ఎంతలా కుదిరిందో ఈ ఫోటోలు చెబుతున్నాయి. ఆమె ఎక్కడి లుక్ అయినా ఒంటి చేసుకుని మెరిసిపోవడం ఆమె ప్రత్యేకత. మరీ ముఖ్యంగా ఈ పట్టు చీరల లుక్‌లో అనసూయ ఎంతో గ్రేస్‌తో కనిపించడం విశేషం. సినీ రంగంలో నటిగా, యాంకర్‌గా, సోషల్ మీడియాలో ఫ్యాషన్ ఐకాన్‌గా మారిన అనసూయ.. ఈ ఫోటోషూట్ ద్వారా మరోసారి తన ట్రెండ్ సెట్టింగ్ స్టైల్‌ను నిరూపించింది. ఆమె అందాన్ని పొగుడుతూ అభిమానులు కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. ఇక ప్రస్తుతం ఆమె తెలుగులో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.




## మళ్లీ నటించేందుకు సిద్ధంగా నటి రంభ

**టాకీస్:** అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.

## సమంతతో మరోమారు నందిని మూవీ

**టాకీస్:** స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రొడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ‑నిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.